# టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం

**- రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డిని కలిసిన కదిరి నేతలు**

**- పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు**



**కదిరి.జూన్13.అక్షర టైమ్స్:** అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్, ఇంచార్జ్ రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డిని కదిరి పట్టణానికి చెందిన టీడీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.కదిరి పట్టణం 22వ వార్డు నుంచి వరుసగా మూడు సార్లు విజయం సాధించిన తాజా మాజీ కౌన్సిలర్ చెన్నూరు ఇస్మాయిల్, టీడీపీ కడప పట్టణ అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్‌లు శ్రీనివాస్ రెడ్డి నివాసంలో కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలు చర్చించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.టీడీపీ నాయకత్వం మార్గదర్శకాలు, కార్యకర్తల సమస్యలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని నేతలు పేర్కొన్నారు.ఈ భేటీతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ఆనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# సబ్సిడీ వేరుశనగ పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు

**- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**

**- రామగిరిలో విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించిన సునీత**

**- వేరుశనగతో పాటు నవధాన్యాలు సాగు చేయాలని సూచన**

**- పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహణ**





**అనంతపురం,జూన్13.అక్షర టైమ్స్:** రైతులకు అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. రామగిరి మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఆమె విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ఆమె విత్తన నాణ్యతను పరిశీలించి, విత్తన వేరుశనగను, కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. నియోజకవర్గానికి సుమారు 13వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగను కేటాయించగా.. ప్రస్తుతం 5వేల క్వింటాళ్ల వరకు స్టాక్ వచ్చిందన్నారు. రైతులు ఇంకా ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని.. రైతుల అవసరం మేరకు ఎంత విత్తనమైనా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక బస్తా విత్తనం మార్కెట్లో రూ.3036 ఉందని ఇందులో సబ్సిడీ రూ.1224 పోను రైతులు రూ.1836 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇలా ఒక్కో రైతుకు మూడు బస్తాల విత్తనం ఇస్తున్నామని.. రైతులకు దాదాపుగా ప్రభుత్వం రూ.3672 సబ్సిడీ అందిస్తోందన్నారు. అయితే రైతులు విత్తనం తీసుకునేటప్పుడు నాణ్యత కచ్చితంగా చూసుకోవాలన్నారు. నాణ్యత ఎక్కడ బాగాలేకపోయినా వెంటనే వెనక్కు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు వేరుశనగతో పాటు కచ్చితంగా నవధాన్యాలను సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం బియ్యం స్థానంలో చాలా మంది నవధాన్యాలు తింటున్నారని.. ఆరోగ్య పరంగా వీటి ప్రాధాన్యత పెరిగిందన్నారు. రైతులెవరూ వేరుశనగ, కందితో ఆగిపోవద్దని.. నవ ధాన్యాలను కూడా సాగు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

### రామగిరి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల నాయకులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలు గ్రామాల్లో ఉన్న సమస్యలను, అలాగే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్లపట్టాలు, విద్యుత్ సమస్యల గురించి అర్జీలు ఇచ్చారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సునీత అధికారులకు సూచించారు. మరోవైపు రామగిరి గ్రామానికి చెందిన ముత్యాలప్ప అనారోగ్యానికి గురవగా ఆయన్ని పరామర్శించారు. ముత్యాలప్ప ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. 10వేల రూపాయలు ఆర్థిక సహాయం కూడా చేశారు.

# నేతన్నల అభ్యున్నతికి మరో అడుగు..

**- 180 మంది చేనేత కార్మికులకు పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**






**తాడిపత్రి,జూన్13. అక్షర టైమ్స్:** చేనేత రంగ అభివృద్ధి, నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి అన్నారు. శనివారం తాడిపత్రి పట్టణంలోని జెసి స్వగృహంలో శ్రీ చింతల వెంకటరమణ స్వామి క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా రూ.49 లక్షల వ్యయంతో 180 మంది చేనేత సోదర సోదరీమణులకు ఆధునిక చేనేత పనిముట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గన్నెవారిపల్లి కాలనీ, ఎర్రగుంటపల్లి, చిన్న పొలమాడ, పెద్ద పొలమాడ, అక్కంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పరికరాలను అందుకున్నారు.కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, చేనేత కళాకారులు కాలానుగుణంగా కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని మరింత నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు.నూతన వరవడిలో మగ్గం చీరలను నేసి క్లస్టర్‌కు మంచి పేరు తీసుకురావడంతో పాటు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ ఆధునిక పరికరాలు చేనేత కార్మికుల శ్రమను తగ్గించి ఉత్పాదకతను పెంచడంతో పాటు ఎక్కువ కాలం ఉపయోగపడతాయని తెలిపారు.చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని, నేతన్నల సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించిన మధుసూదన్ గుప్తా





**తాడిపత్రి,జూన్13.అక్షర టైమ్స్:** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిరాశ్రయ స్థితిలో, వర్షానికి తడుస్తూ అనాథలా పడి ఉన్న వృద్ధురాళ్ల దయనీయ పరిస్థితిని అక్షర టైమ్స్ వెలుగులోకి తీసుకువచ్చింది. ఆ వృద్ధురాలు బాధను చూసి చాలామంది చలించిపోయినా, వెంటనే స్పందించి మానవత్వాన్ని చేతల్లో చూపించిన వ్యక్తి అకౌంటెంట్ మధుసూదన్ గుప్తా.సోషల్ మీడియాలో వార్త ప్రచురితమైన కొద్ది సేపటికే ఆయన స్పందించి, ఆ వృద్ధుడిని సురక్షిత ప్రాంతానికి తరలించే ఏర్పాట్లు చేశారు. మధుసూదన్ గుప్తా తన మనుషుల ద్వారా వృద్ధురాళ్లను శివ సాయి శరణాలయానికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. కనీసం తన బంధువులు ఎక్కడున్నారో తెలియని స్థితిలో, ఆకలి, వర్షం, ఒంటరితనంతో పోరాడుతున్న ఓ వృద్ధురాలికి అండగా నిలవడం నిజమైన సేవ. మనిషి కష్టంలో ఉన్నప్పుడు చేయూతనివ్వడమే గొప్ప మానవత్వమని మధుసూదన్ గుప్తా నిరూపించారు. సమాజంలో ఇలాంటి మంచి మనసులు ఉన్నంతకాలం అనాథలకు ఆశ ఉంటుంది. మధుసూదన్ గుప్త సేవా స్ఫూర్తిని చూసి మరెందరో ముందుకు వచ్చి అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలని అక్షర టైమ్స్ ఆకాంక్షిస్తోంది.

# ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

**- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మవరం,జూన్13.అక్షర టైమ్స్:** రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, జూన్ 14 మరియు 15 తేదీల్లో ధర్మవరం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పర్యటనలో భాగంగా విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి, ఆరోగ్య అవగాహన, దివ్యాంగుల సంక్షేమం, రైతు సంక్షేమం, ఆసుపత్రి సేవల మెరుగుదల మరియు క్రీడా ప్రోత్సాహానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు వివరించింది. ఆదివారం సాయంత్రం 05:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని గిర్రాజు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన మరియు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని మంత్రి కార్యాలయం పేర్కొంది. సోమవారం ఉదయం 06:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించే యోగా కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఆరోగ్యకర జీవనశైలికి యోగా అత్యంత అవసరమని, శారీరక--మానసిక ఆరోగ్య పరిరక్షణలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా మంత్రి కార్యాలయం వెల్లడించింది. అనంతరం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని ఎల్.సి.కె పురంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు ఉపకరణాలను అందజేస్తారు. దివ్యాంగుల జీవితంలో స్వావలంబన పెంచడం, వారి దైనందిన జీవితాన్ని సులభతరం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తర్వాత ఉదయం 11:30 గంటలకు పోతులనగేపల్లిలో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వేరుశనగ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ అవసరాల సరఫరా ద్వారా వ్యవసాయోత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 2:30 గంటలకు ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొంటారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. చివరిగా మధ్యాహ్నం 3:30 గంటలకు ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో జరుగుతున్న పురుషుల రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో మంత్రి పాల్గొంటారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం, క్రీడలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ రెండు రోజుల పర్యటనలో ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం, సంక్షేమ పథకాల అమలు మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించే అంశాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది.



# చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 22వ తేదీ న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపు**





**ధర్మవరం,జూన్13.అక్షర టైమ్స్:** ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశంను ధర్మవరం స్థానిక బ్రహ్మంగారి గుడిలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, జిల్లా చేనేత కన్వీనర్ దేవిరమణ లు అధ్యక్షత వహించడం జరిగింది . ముందుగా నేతన్న విగ్రహానికి పూలమాలవేసి ధర్నా కరపత్రాలను విడుదల చేసి అనంతరం రౌండ్ టేబుల్ సమావేశం ప్రారంభించారు.ఈ సమావేశానికి చేనేత సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, పూర్ణచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు అమీర్ భాషా, వైసిపి చేనేత నాయకులు గడ్డం రంగా,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుంపర్తి పరమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయడం దారుణం అన్నారు. ఆగస్టు 7 చేనేత దినోత్సవం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేత కార్మికులకు నేతన్న భరోసా 25 వేల రూపాయల పథకాన్ని అమలు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న చేనేతకు జీఎస్టీ ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 50 ఏళ్లు నిండిన చేనేత కార్మికులకు పింఛన్ పథకం అమలు చేస్తామని, ఎందుకు చేపట్టలేదని వారు ప్రశ్నించారు. ఉచిత కరెంటు మాత్రమే ఇచ్చి సర్దుబాటు చేస్తున్నారని చేనేత పరిశ్రమపై సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 22వ తేదీన సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో చేనేత నాయకులు, అన్ని ప్రజా సంఘాల నాయకులు, చేనేత కార్మికులు హాజరై ధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు విజయభాస్కర్, సిపిఎం నాయకులు ఎస్ హెచ్ బాషా, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు చెన్నంపల్లి శ్రీనివాసులు, చేనేత సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఖాదర్ బాషా, హరి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శిలా నారాయణస్వామి, నాగరాజు, జెవివి జిల్లా కార్యదర్శి లోకేష్,, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, లాయర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్, చేనేత నాయకులు పాలగిరి శ్రీధర్, సంకారపు రాజా, కొండ,మల్లికార్జున, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, చేనేత కార్మికుల పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం ను పాటించండి

**- రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి**

**- సామాజిక అవార్డు గ్రహీత చల్లా కిషోర్**



**కళ్యాణదుర్గం,జూన్13.అక్షర టైమ్స్:** రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి మాట్లాడుతూ జూన్ 14న ప్రపంచరక్త దాతలు దినోత్సవం సందర్భంగా శెట్టూరు మండలం ఐదుకల్లు లో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తు18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతీ 3మూడు నెలల కు ఒక్కసారి రక్తం దానం చేయొచ్చు అని దీని మీద అనేక అపోహలు ఉన్నాయి అని అపోహలు వీడి ఆరోగ్య వంతులైన వారందరు తప్పకుండా రక్తం దానం చేయాలనీ, ప్రమాదాలు జరిగినప్పుడు, గర్భిణీ స్త్రీ లకు ప్రసవం అప్పుడు, ఆపరేషన్స్ అప్పుడు రక్తం కావాల్సిన వారికి ఉపయోగించడానికి అవసరం అని కావున అందరు రక్త దాతలు కావాలి అని పిలుపు నిచ్చారు, కార్యక్రమం లో చల్లా రాజశేఖర్ చౌదరి, జర్నలిస్ట్ లింగప్రసాద్, కిరణ్ చౌదరి, ఓబుళరాజు,సెలిన చౌదరి, రోజ్లీ, హోటల్ సతీష్, సతీష్,శివానంద్, రవి, కంబాల తిమ్మారెడ్డి, జె వి వి అధ్యక్షులు చితప్ప తదితరులు పాల్గొన్నారు



## సీనియర్ తెలుగుదేశం కార్యకర్త సయ్యద్ సైదా మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

శింగనమల మండల తెలుగుదేశం పార్టీ నాయకుల నివాళులు





**శింగనమల,జూన్13.అక్షర టైమ్స్:** శిశీగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణశ్రీ ఆదేశానుసారం శింగనమల మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సైదా సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆకస్మిక మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు శింగనమల మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతుని భౌతికయాన్ని సందర్శించి పూలమాల చేసి నివాళులర్పించడం జరిగింది. గోరంట్ల మారుతి నాయుడు దేగల కృష్ణమూర్తి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పార్టీకి అయిన చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ మాజీ వైస్ ఎంపీపీ సి వెంకటేష్ కోయగూర పెద్దన్న గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరాంజనేయులు స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్ ముంత వెంకటేష్ జడేజా దుబ్బ బాషా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంపై బీఎల్ఏలకు శిక్షణ





**ముదిగుబ్బ,జూన్13.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల తహసీల్దార్ అధ్యక్షతన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఆర్ఓ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. బీఎల్ఏలు తమ పరిధిలోని ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తుమ్మల మనోహర్‌తో పాటు తెలుగు దేశం పార్టీ బీఎల్ఏలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు మరియు ఇతర ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు.

## ఉత్సాహపరితంగా కొనసాగిన రెండవ రోజు హాకీ క్రీడలు




**ధర్మవరం,జూన్13.అక్షర టైమ్స్:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలశ్రీశీ రెండవ రోజు హాకీ క్రీడలు ఉత్సాహపరితంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఎర్రజోడు లోకేష్, చౌడేశ్వరి ప్రసాద్, బంధనాతం కిరణ్ , మాల గుండ్ల మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వజ్రోత్సవాల సందర్భంగా జరుగుతున్న 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ జరుగుతున్నదని నిర్వాహకులు తెలిపారు. రెండవ రోజు 18 టీములు జరగక అందులో 8 టీములు క్వార్టర్స్ కు చేరుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి సూర్యప్రకాష్ గారు, ధర్మాంబా అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, పళ్లెం వేణుగోపాల్ గారు. ఆర్. డీ.టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికుమార్ , హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణిక్యరాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్, ఉడుముల రామచంద్ర, ట్రెజరీ అంజన్న, జెన్నే చంద్రశేఖర్ , మారుతి, అముద్దీన్ , కోచ్ హసేన్ , అరవింద్ గౌడ్ పాల్గొన్నారు

## నూతన తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ సెల్ నాయకులు



**ముదిగుబ్బ,జూన్13.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డిని మండల ఎస్సీ సెల్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో నెలకొన్న శ్మశాన వాటికల సమస్యలు, తాగునీటి సరఫరా, భూములకు సంబంధించిన సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, దళితుల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ నాయకులు దొరిగల్లు నరసింహ, ముదిగుబ్బ రంగ నాయకులు, దొరిగల్లు స్కూల్ వైస్ చైర్మన్ మరియు బూత్ కో-కన్వీనర్ రామాంజి, చినోకోట్ల నారాయణ, పొడరాలపల్లి కంచెర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు లో రెచ్చిపోతున్న దొంగలు ముఠా ఏకంగా ఎస్బిఐ ఏటీఎం చోరీకి ప్రయత్నం



**గుంతకల్,జూన్13.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం లోని ట్రావెల్స్ బంగ్లా సమీపంలో శనివారం తెల్లవారుజామున 2, గంటల 15 నిమిషాల్లో గుర్తు తెలియని దుడంగులు ఏకంగా ఎస్బిఐ (ాదీ×) ఏటీఎంను చోరీకి ప్రయత్నించారు అక్కడ ట్రావెల్స్ బంగ్లా ఏరియా దగ్గర ఉన్న వంటి స్థానికుడు అక్కడ ఒక వ్యక్తి గట్టిగా కేకలు వేయడంతో దు0డగులు ఏటీఎం మిషన్ ను అక్కడే వదిలేసి బొలెరో వాహనం నుంచి పారిపోయారు ఈ ఘటనలో ఏటీఎం అద్దాలు ధ్వ0సమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడ చేరుకొని సిసి కెమెరాలు పు టేజీ ఆధారంగా ఆధారాలు సేకరిస్తామని పోలీసులు చెప్పారు అదేవిధంగా ఏటీఎంలో మిషన్లో దాదాపు 30 లక్షల రూపాయలు నగదు ఉన్నట్లు అధికారులు తెలియజేశారు అలాగే అక్కడున్న ప్రజలు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఆలూరు రోడ్ లో ని ద్వారకా నగర్ లో ఇంటి తాళాలు పగలగొట్టి లోపల దుడంగులు ప్రవేశించి బీరువాను ధ్వసం చేసి అందులో 18 తులాల బంగారం 10 కిలోల వెండి మరియు 4 లక్షల రూపాయలు నగదు ఎత్తుకెళ్లారు ఈ సంఘటనలు ప్రజలను భయాందోళన గురిచేస్తుంది తొందరలో ఆ దొంగలు ముఠాను గుర్తించి పోలీసులు వారిని తొందరగా పట్టుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు అలాగే పోలీసులు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ద్వారా ఆ ముఠాను పట్టుకొని చట్టానికి అప్పగిస్తామని చెప్పారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం



**పెద్దవడుగూరు,జూన్13.అక్షర టైమ్స్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనంలో ఈనెల 15న సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు శనివారం ఎంపిడివో బారెన్ సాహెబ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వ్యవసాయం, గృహాలు, రోడ్లు వంటి అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశానికి ఆయా శాఖల మండల అధికారులు, ఎంపీటీసీలు , కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## రుక్మిణి పాండురంగస్వామిలకు మండల అభిషేక, హోమాలు





**పామిడి,జూన్13.అక్షర టైమ్స్:** పామిడి పట్టణంలోని డబ్బిదార్ ఫిర్కా రుక్మిణి సమేత పాండురంగస్వామి నూతన దేవాలయం నిర్మాణం ప్రారంభం గత నెలలో అంగరంగ వైభవంగా ప్రతిష్టలు నిర్వహించారు. 40 రోజులు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ప్రత్యేకంగా మండల అభిషేకపూజలు, హోమాలు నిర్వహించారు. టీటీడీ వేద పండితులు కెఎస్ ఆర్ ఆర్యా బృందం 81కళశాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆశీతి స్నపన తిరుమంజన అభిషేకం, చేశారు. విస్తృతంగా క్షీర,పంచామృత అభిషేకాలు, మండల హోమాలు చేసి భజనలు చేశారు. వందలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో నిష్టగరిష్టులై దర్శించుకున్నారు. తీర్ధ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు జె. శ్రీనివాసరావు, ముకుందరావు, కె. శ్రీనివాసరావు, రవీంద్రనాథ్, శేఖర్,జోజోడే కుమార్ తదితరుల నేతృత్వంలో నిర్వహించారు.


## ప్రపంచ రక్తదాతల దినోత్సవం వేడుకల్లో రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు ఎంపిక చేసిన రెడ్ క్రాస్ సొసైటీ





**ధర్మవరం,జూన్13.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణానికి చెందిన రక్త బంధం ట్రస్టు రజిని ట్రస్టు సభ్యులకు సమాజ సేవ కోసం ఉమ్మడి జిల్లాలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ చేసినందుకు అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ ఆనంద్ వారి పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమం జూన్ 14వ తేదీన అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రకటన విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రజిని ట్రస్ట్, రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ 2025 సంవత్సరం నుంచి 2026 సంవత్సరం వరకు జిల్లాలో వివిధ బ్లడ్ బ్యాంకులకు ఆరు మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది దాదాపు 300 యూనిట్లు రక్తాన్ని సేకరించి వివిధ బ్లడ్ బ్యాంకులకు అందించడం జరిగిందని ముఖ్యంగా డయాలసిస్ బాధితులకు మరియు తలసేమియా చిన్నారుల కోసం ఈ యొక్క రక్తం చేయడం జరిగిందని నిస్వార్థ సేవలు గుర్తించి రజనీ ట్రస్టు రక్త బంధం ట్రస్టు సభ్యులు చిప్పల చంద్రశేఖర్, శ్రీ వాసవి రక్తనిధి ఆర్యవైశ్య యువజన సమస్త అనుబంధ సమస్త కొత్తూరు జూటూరు మహేష్ బాబు,వారికి ఈ కార్యక్రమానికి చేసినందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ వారికి ధన్యవాదములు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన ముఖేష్ అంబానీ.. ఎందుకో తెలుసా...?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం సౌదీ అరేబియా, ఖతార్, యుఎఇలలో పర్యటిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడితో సౌదీ అరేబియా ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద రక్షణ ఒప్పందంలో 142 బిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకం చేసింది. ఇంతలో సౌదీ అరేబియా అమెరికాలో సాంకేతిక రంగంలో 600 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టడానికి హామీ ఇచ్చింది. దీని తరువాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఖతార్ రాజధాని దోహా చేరుకున్నారు. అక్కడ ఆయన ఖతార్, అమెరికా మధ్య అనేక ఒప్పందాలు చేసుకున్నారు. ఇంతలో భారతదేశపు అతిపెద్ద వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ దోహాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కలిశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఖతార్‌తో ముడి చమురు వ్యాపారం చేస్తుంది. ఖతార్, సౌదీ అరేబియా, యుఎఇలలో రిలయన్స్ వ్యాపారం ఎంతో పెద్దది.

**రిలయన్స్ రిటైల్‌లో పెట్టుబడి:**

రిలయన్స్ ఇండస్ట్రీస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో, రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్‌లో 1 శాతం వాటా కోసం ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రూ.8,278 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఈ పెట్టుబడి కోసం రిలయన్స్ రిటైల్ ద్వారా 6.86 కోట్ల ఈక్విటీ షేర్లు కేటాయించారు. ఈ విధంగా రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్‌లో 0.99 శాతం వాటాను కొనుగోలు చేసింది. గత నెలలో జరిగిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సమావేశంలో ముఖేష్ అంబానీ మాట్లాడుతూ.. ప్రధాన ప్రపంచ వ్యూహాత్మక, ఆర్థిక పెట్టుబడిదారులు రిలయన్స్ రిటైల్‌పై ఆసక్తి చూపుతున్నారని అన్నారు. వాటాదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడితే, ప్రస్తుత వాల్యుయేషన్ ఆధారంగా దేశంలోని టాప్ నాలుగు లిస్టెడ్ కంపెనీలలో ఒకటి అవుతుందని అన్నారు. మూడేళ్లలోపు రిలయన్స్ రిటైల్ విలువ రెట్టింపు అయిందని అంబానీ అన్నారు.

**రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ విలువ:**

రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ రెండేళ్లలో తన విలువను రెట్టింపు చేసిందని ముఖేష్ అంబానీ చాలాసార్లు చెప్పారు. ఈ విధంగా ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ రూ. 8,278 కోట్లు (ఒక బిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టింది. అలాగే ప్రతిగా దానికి 1 శాతం వాటా ఉంది. అటువంటి పరిస్థితిలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. 2020లో, 10.09 శాతం వాటా కోసం గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ నుండి రూ.47,265 కోట్లు (సుమారు 6.4 బిలియన్లు) సేకరించింది. దీనితో కంపెనీ విలువ రూ.4.2 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆ సమయంలో ఆ కంపెనీ సిల్వర్ లేక్, కెకెఆర్, ముబాదలా, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, జిఐసి, టిపిజి, జనరల్ అట్లాంటిక్, సౌదీ అరేబియా పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ నుండి దాదాపు 57 బిలియన్ డాలర్ల విలువతో నిధులు సేకరించింది. అదే సమయంలో, %==ూ% భారత మార్కెట్లో అనేక అంతర్జాతీయ బ్రాండ్ల ఫ్రాంచైజీ హక్కులను పొందడం ద్వారా మరియు కంపెనీలను కొనుగోలు చేయడం

## సాలరీ అకౌంట్‌తో ఎన్ని ప్రయోజనాలు ఉంటాయో తెలుసా..?

చాలా మందికి బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. అయితే కొన్ని ఖాతాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. కానీ చాలా మందికి తెలియవు. బ్యాంకు అందించే వివిధ రకాల ఖాతాలు ఉన్నాయి. వీటిలో కరెంట్ ఖాతా, ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతా, సేవింగ్స్ ఖాతా మొదలైనవి ఉన్నాయి. సాధారణంగా చాలా మందికి పొందుపు ఖాతాల ఉంటాయి. మీరు ఆ అకౌంట్‌ను సాలరీ అకౌంట్‌గా మార్చుకోవచ్చు.

**సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు:**


ఇదిలా ఉండగా, సాలరీ అకౌంట్‌తో చాలా ప్రయోజనాలు ఉంటాయంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలు చాలా మందికి తెలియవు. దీనివల్ల ప్రజలు సాలరీ అకౌంట్‌ను నిర్వహించడానికి భయపడుతుంటారు.

**ఓవర్‌డ్రాఫ్ట్:**

సాలరీ అకౌంట్ కింద ఓవర్‌డ్రాఫ్ట్ ప్రయోజనం ప్రజలకు లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే అత్యవసర పరిస్థితుల్లో మీరు ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అంటే మీ అకౌంట్‌లో డబ్బులు లేకున్నా ఓవర్ డ్రాఫ్ట్ ద్వారా కొంత అమౌంట్‌ను పొందవచ్చు. ఓవర్‌డ్రాఫ్ట్ సద్వినియోగం చేసుకున్న తర్వాత అత్యవసర పరిస్థితుల్లో మీరు డబ్బు అప్పుగా తీసుకోవాల్సిన అవసరం ఉండదు లేదా క్రెడిట్ కార్డును ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు.

**బీమా కవరేజ్:**

చాలా బ్యాంకులు సాలరీ అకౌంట్‌లకు బీమా కవరేజీని కూడా అందిస్తున్నాయి. మీరు దీని కింద ఆరోగ్య బీమా తీసుకుంటే ఆకస్మిక వైద్య ఖర్చుల గురించి మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆరోగ్య బీమా వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నేటి కాలంలో వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. ఈలోగా బీమా మాత్రమే



ఉపయోగపడుతుంది. అయితే, దీని కోసం మీరు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మీ వేతనం అంత కాకపోతే ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను కూడా అందిస్తుంది. ఇది ఆయుష్మాన్ యోజన ద్వారా లభిస్తుంది. అయితే, ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి ఒక జీతం నిర్ణయించింది.